

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న లబ్ధిదారులు

'దళితబంధు' నిధులు విడుదల చేయాలి

నెక్కొండ, జనవరి 10: కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపకుండా దళితబంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులు బుధవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అర్హులను ఎంపిక చేసిందని, లబ్ధిదారులు బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి నిధుల కోసం ఎదురుచూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం దళితబంధు పథకాన్ని నిలిపి వేస్తూ దళితుల జీవితాలతో ఆడుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయా లకతీతంగా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ర్యాలీలో లబ్ధిదారులు ఈదునూరి యాకయ్య, ఈదునూరి రమేశ్, మాతంగి రాజు, ఈదునూరి వెంకన్న, కొర్లపాటి ప్రభాకర్, తడుగుల జనార్దన్, మైదం రాజు, కందిక శ్రీనివాస్ పాల్గొన్నారు.

'హైకోర్టు'కు అగ్రికల్చర్ వర్సిటీ భూమి కేటాయించొద్దు

హనుమకొండ చౌరస్తా, జనవరి 10 : రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు వ్యవసాయ ఉద్యానవన విశ్వవిద్యాలయానికి చెందిన స్థలాన్ని కేటాయిస్తూ జారీ చేసిన జీవో 55ని వెంటనే రద్దు చేయాలని కేయూ ఏబీవీపీ అధ్యక్షుడు కొక్కుల ప్రశాంత్ డిమాండ్ చేశారు. బుధవారం కేయూ గెస్ట్‌హౌస్ వద్ద సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీపీ కేయూ సెక్రటరీ బొండ్ల శ్రావణ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, నాయకులు రా ము, ప్రణయ్, సాయికృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న కెప్టెన్ లక్ష్మీకాంతారావు

రామా శ్రీనివాస్‌కు కన్నీటి వీడ్కోలు

కరీమాబాద్/పోచమ్మమైదాన్, జనవరి 10: ప్రముఖ పారిశ్రామిక వేత్త, వరల్డ్ పద్మశాలీ క్లబ్ వ్యవస్థాప కుడు, రాష్ట్ర పద్మశాలీ సంఘం వ్యవ స్థాపక అధ్యక్షుడు, సమాజ సేవకుడు రామా శ్రీనివాస్ అంతిమ వీడ్కోలు ను బుధవారం అశ్రునయనాల మధ్య నిర్వహించారు. కెప్టెన్ లక్ష్మీకాంతారా వు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, చం ద్రశేఖర్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, చిలు కుమారి సంజీవ, చాంబర్ సభ్యులు శ్రీనివాస్ మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వేలాది మంది అభిమానుల మధ్య సాయంత్రం 5 గంటలకు రామన్నపే టలోని మోక్షారామం శ్మశాన వాటి కలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించారు. శ్రీనివాస్ మృతికి పద్మశాలీ సంఘం నాయకులు ఆడెపు రవీందర్, వొడ్నాల నరేందర్, ఈగ మల్లేశం, ఈగ వెంకటేశం, గోరంటల రాజు, కూరపాటి సుదర్శన్, చంద్రప్ర కాశ్, కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకు మార్, దాస్యం విజయ్‌భాస్కర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, పోపా అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్ర సాద్, వేముల సదానందం, బిట్ల రవీం దర్, వందన శ్యామ్, డాక్టర్ బందెల మోహన్‌రావు సంతాపం తెలిపారు.

మహిళ మృతి

సంగెం, జనవరి 10: కట్టెల పొయ్యిపై నీళ్లు వేడి చేస్తుండగా చీరకు మంటలు అంటుకుని గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం.. నల్లబెల్లికి చెందిన కూస సరోజన(66) ఈ నెల 4న కట్టెల పొయ్యిపై నీళ్లు వేడి చేస్తున్న ఈ క్రమంలో చీరకు మంటలు అంటుకున్నాయి. గాయపడిన ఆమెను 108 వాహనంలో ఎంజీఎం దవాఖా నకు తరలించారు. ఆరోగ్యం విషమిం చడంతో ఈ నెల 5న హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలిం చారు. చికిత్స పొందుతూ మంగళ వారం రాత్రి మృతి చెందింది. ఆమె భర్త ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భరత్ తెలిపారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Warangal-1 బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి వన్నీరు సురేష్, తండ్రి: వన్నీరు రాములు గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

A.C. Sheets roof house with open place bearing GWMC H.No. 30-4-222, (its Corresponding old G.P. H.No. 4-79/8/C), to an extent of 100.00 Sq.yds or 83.61 Sq.mts situated at Madikonda Revenue (V), Kazipet Mandal, within the extended limits of Greater Warangal Municipal Corporation, Revenue District Warangal Urban, Registration District Warangal and it is in the jurisdiction of the joint Sub-Registrar, Warangal Urban and bounded by East: 12'-0" Road, West: 12'-0" Road, North: House of G. Meena, South: House of M. Chandraiah.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Hanamkonda Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Sathigari Ravi Kumar S/o Veeraswamy Resident of H.No. 9-38, Velair Vill, Dharmasagar Mdl, Warangal Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

All that the open plot admeasuring to an extent of 1573.00 Sq.yds (or) 1315.02 Sq.mts out or Sy.No. 974/A/2/2 Situated at Velair Village, Velair Mandal, Hanumakonda District Within the limits of GP Limits within the Registration Jurisdiction of District Registrar Warangal, and Sub District, Bheemadevarapally and bounded as follows: East: Land of Sompelli Ravi, West: BT Road, North: Land of Koyyada Thirumal, SouthL Land of Manda Srinivas.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

అగ్రంపహాడ్ జాతరకు ఏర్పాట్లు చేయాలి

- భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి
- విస్తృత ప్రచారం కల్పించాలి
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి
- జాతర ఏర్పాట్లపై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, అధికారులు

హనుమకొండ, జనవరి 10 : అగ్రంపహాడ్ సమ్మక్క, సారలమ్మ జాతరకు ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్‌లో జాతర ఏర్పాట్లపై కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి సమీ క్షించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాత రకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అధికా రులు చూడాలన్నారు. పారిశుధ్య నిర్వహణ, తాగునీరు, స్నానాల కోసం నీటి సౌకర్యం, భద్రతా ఏర్పాట్లు పకడ్బం దీగా చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. జాతరకు మహిళలు ఎక్కువగా వచ్చే అవ కాశం ఉంటుందని, మహిళా పోలీసు సిబ్బంది ఎక్కువగా విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తగి న్నన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సులను పెంచాలని అధికారులకు సూచించారు. జాత రలో ప్లాస్టిక్ వినియోగించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ప్లేట్లు, ప్లాస్టిక్ సంబంధించిన ఇతరత్రాలను దుకాణాదారులు విక్రయిం చకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొ న్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జాతరను విజ యవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో వచ్చే నెల 18వ తేదీ నాటికి ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, మహేందర్ జీ, డీసీపీ రవీందర్, పరకాల ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిశోర్ కుమార్ పాల్గొన్నారు.

'కృత్రిమ మేధ'ను వినియోగించుకోవాలి

వరంగల్, జనవరి 10 : కృత్రిమ మేధ సాంకేతికతను వినియో గించుకోవాలని గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అభిప్రాయప డ్డారు. మంగళవారం కుడా కార్యాలయంలో సుస్థిర నగరాల్లో కృత్రిమ మేధ సాంకేతిక వినియోగంపై ఎన్ఐటీ అధికారులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ ఐటీ భాగస్వామ్యంతో వివిధ ప్రాజెక్టుల రూపకల్పన చేయాలన్నారు. నిట్ అవరణలో కేంద్రం ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 2 కోట్లు అందజేస్తున్నదన్నారు. సమావేశంలో కుడా చీఫ్ ప్లానింగ్ అధి కారి అజిత్‌రెడ్డి, నిట్ ప్రొఫెసర్లు శర్మ, శివకుమార్, తేజస్వి, శ్రీకాంత్, రవిచంద్ర, ఈఈ బీమ్‌రావు, పీఎంసీ ఆనంద్ పాల్గొన్నారు.

దరఖాస్తుల కంప్యూటరీకరణ పూర్తి..

గ్రేటర్ ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటకరీకరణ పూర్తయినట్లు కమిషనర్ తెలిపారు. 2,86,820 దరఖాస్తులు వచ్చాయని, సుమారు 600 మంది డాటా ఆపరేటర్లను నియమించి కంప్యూటరీ కరణ చేశామని పేర్కొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

ఎల్కతుర్తి, జనవరి 10 : ఎల్కతుర్తి మోడల్ స్కూల్‌లో మిగిలి ఉన్న సీట్ల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బయ్యా సునీత చెప్పారు. 6, 7 నుంచి 10వ తరగతి వరకు ఉన్న సీట్ల కోసం ఈ నెల 12 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చ న్నారు. చివరి తేది ఫిబ్రవరి 22 కాగా, ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష నిర్వ హించనున్నట్లు తెలిపారు.

బాధితుడికే జరిమానా

- ఓ పోలీసు అధికారి నిర్వాకం
- గీసుగొండలో ఘటన

వరంగల్, జనవరి 10 (నమస్తే తెలంగాణ): పోలీసు శాఖలో కొందరు అధి కారుల తీరు విమర్శలకు తావిస్తున్నది. బాధితులకు సహకరించకుండా నష్టం జరిగేలా వ్యవహరిస్తున్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలో తాజాగా జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. సంగెం మండలం కొత్తగూడెం గ్రామా నికి చెందిన ఓ వ్యక్తి వరంగల్-సంగెం మధ్య తన ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల వరంగల్‌లో తన ఆటోలో నలుగురు ప్రయాణికులను ఎక్కించుకొని సంగెం బయల్దేరాడు. మార్గమధ్యంలో గీసుగొండ మండలం కొనా యిమాకుల వద్ద మెయిన్‌రోడ్డుపై లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తి ఈ ఆటోను ఢీకొన్నాడు. దీంతో ఆటోలో ఉన్న సంగెం మండలం కృష్ణా నగర్‌కు చెందిన ఓ మహిళ గాయపడింది. చికిత్స కోసం ఆమెను ఆటో యజ మాని వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానలో చేర్పించాడు. బైక్‌తో ఆటోను ఢీకొన్న వ్యక్తి ఉడాయించాడు. మరుసటి రోజు ఆటో యజమాని గీసుగొండ పోలీ స్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బైక్‌పై రాంగ్‌రూట్‌లో వచ్చి తన ఆటోను ఢీకొన్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, గాయపడిన మహిళకు న్యాయం చేయాలని కోరాడు. విచారణ చేపట్టిన పోలీసులు ద్విచక్ర వాహనదారుడు గీసుగొండ మండలం ఎలుకుర్తి వాసిగా గుర్తించారు. అతడిని పిలిచి ప్రమాదంపై విచారిం చారు. తర్వాత ఆటో యజమానిని పిలిచి ఆటోను గీసుగొండ పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఐదు రోజులపాటు స్టేషన్‌లోనే ఉంచారు. అయితే, తాను ప్రమాదానికి కారణమైన వ్యక్తిని వదిలేసి తన ఆటోను స్టేషన్‌లో ఉంచడంపై బాధితుడు వాపో యాడు. ఆటోను కొద్దిరోజులు స్టేషన్‌లో పెట్టుకున్న పోలీసులు కేసు నమోదు చేయకుండానే చివరకు ఆటోను పంపించేశారు. గాయపడిన మహిళకైనా బైక్ నడిపిన వ్యక్తి నుంచి వైద్య ఖర్చులు ఇప్పించాలని ఆటో యజమాని పోలీసు అధి కారిని వేడుకున్నా ఫలితం లేకుండా పోయినట్లు తెలిసింది. దీంతో ఆటో యజ మాని గాయపడిన మహిళకు వైద్య ఖర్చుల కోసం పెద్దల నిర్ణయం ప్రకారం రూ. 27 వేలు ఇచ్చినట్లు సమాచారం. అయితే, ప్రమాదానికి కారణమైన వాహనదా రుడు పలుకుబడి గల వ్యక్తి కావడం వల్ల పోలీసులు అతడిని వదిలేసి, న్యాయం కోసం ఆశ్రయించిన తన ఆటోను కొద్దిరోజులు పోలీస్‌స్టేషన్‌లో పెట్టుకున్నారని ఆటో యజమాని తాజాగా పోలీసు ఉన్నతాధికారులను కలిసి వాపోయినట్లు తెలి సింది. దీంతో స్థానికంగా ఈ అంశం చర్చనీయమైంది.

తల్లులకు పూజలు చేస్తున్న ఆర్డీవో కృష్ణవేణి

మద్ది మేడారం జాతర ఏర్పాట్లపై సమీక్ష

నల్లబెల్లి, జనవరి 10: మద్ది మేడారం జాతర ఏర్పాట్లపై ఆర్డీవో కృష్ణవేణి ఆధ్వ ర్యంలో బుధవారం సమీక్షించారు. నాగరాజుపల్లె పరిధిలో జరుగనున్న మద్ది మేడారాన్ని ఆర్డీవోతో కలిసి పలు శాఖల అధికారులు సందర్శించారు. ఈ సంద ర్భంగా సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మామిండ్లవీరయ్యపల్లె నుంచి మద్దిమేడారం వరకు సీసీరోడ్డు నిర్మాణానికి కేసీ ఆర్ ప్రభుత్వం రూ. 2 కోట్లు మంజూరు చేసింది. అయితే, భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు, జాతర నిర్వహణపై సమీక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిట్యాల సీతారాంరెడ్డి, తహసీల్దార్ రాజేశ్, డిప్యూటీ డీఎం హెచ్‌వో ప్రకాశ్, వైద్యాధికారి శశికుమార్, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంపీవో కూచన ప్రకాశ్, రూరల్ సీఐ పుల్యాల కిషన్, ఎస్సై నైనాల నగేశ్, ఎండోమెంట్ అధికారి భిక్షమాచారి, పీఆర్ ఈఈ ఇజ్జగిరి, రవి, సర్పంచ్ శ్రీదేవి పాల్గొన్నారు.

మోటార్ వెహికిల్ చట్ట సవరణ సరికాదు

నర్సంపేట, జనవరి 10: కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్ట సవరణ చేస్తూ డ్రైవర్లపై వేలాది రూపాయల చలాన్లు, జైలు శిక్షలు ఖరారు చేస్తూ చేసిన చట్టాన్ని వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా గురువారం జరిగే సమ్మెలో నర్సంపేట నియో జకవర్గంలోని వాహన డ్రైవర్లు కూడా పాల్గొంటారని తెలియజేస్తూ బుధవారం ట్రస్మా డివిజన్ అధ్యక్షుడు రమేశ్‌కు వినతి పత్రం అందజేశారు. నర్సంపేట యూని యన్ గౌరవ అధ్యక్షుడు యువరాజు, అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి సకి నాల రవి, ప్రకాశ్, నాగరాజు, సంపత్, కిరణ్, సాగర్, మోహన్ పాల్గొన్నారు.

నేడు జడ్పీ స్థాయీ సంఘ సమావేశం

హనుమకొండ, జనవరి 10 : వరంగల్ అర్బన్ జడ్పీ స్థాయీ సంఘ సమా వేశం గురువారం నిర్వహిస్తున్నట్లు ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకటేశ్వర్ రావు ఒక ప్రటకనలో తెలిపారు. హనుమకొండలోని జిల్లా పరిషత్ కార్యాల యంలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జరుగనున్న సమావేశానికి జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు సకా లంలో హాజరవ్వాలని సీఈవో ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

'డ్రంక్ అండ్ డ్రైవ్'లో 18మందికి జరిమానా

సుబేదారి, జనవరి 10 : హనుమకొండ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో బుధ వారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. పట్టుబడిన 18మందికి రూ.27,200 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి తెలిపారు.

సట్టా నిర్వాహకుల అరెస్టు

ఖిలా వరంగల్, జనవరి 10: ఖిలావరంగల్‌లో సట్టా నిర్వహిస్తున్న కరీమాబాద్ శాంతినగర్‌కు చెందిన బండి రాజు, గుజ్జారి కిరణ్‌ను అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్ బుధవారం తెలిపారు. వీరి నుంచి రెండు మొబైళ్లు, రూ. 2,200 నగదును స్వాధీనం చేసుకొని మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు

హనుమకొండ, జనవరి 10 : సుబేదారిలోని ఆర్ట్స్ కళాశాలలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటు నమోదు చేసుకోవాలని తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, ఆర్ట్స్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ చిర్ర రాజు గౌడ్ కోరారు. 2020 నవంబర్ 1వ తేదీ లోపు ఏదైనా డిగ్రీ, డిప్లొమా, పూర్తి చేసిన వారు ceotelangana.nic.in వెబ్ సైట్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో తమ ఓటు నమోదు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో అకుట్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్, ఆర్ట్స్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తిరుణ హరి శేషు, మామిడి లింగయ్య, దేవోజీ నాయక్, పాండ్యానాయక్ పాల్గొన్నారు.

కార్పొరేటర్‌పై రెండు చీటింగ్ కేసులు

గిర్మాజీపేట, జనవరి 10: వరంగల్ 26వ డివిజన్ కార్పొరేటర్ బాలిన సురే శ్‌పై రెండు చీటింగ్ కేసులు నమోదు చేసినట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ ఎల్ పవన్‌కు మార్ బుధవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. 2021లో జీడబ్ల్యూఎంసీ ఎన్నికల సమయంలో బాలిన సురేశ్ తన ఇంటిని గిర్మాజీపేటకు చెందిన గౌతం సాగర్ వద్ద తనఖా పెట్టి రూ. 54 లక్షలు అప్పు తీసుకున్నాడు. ఆ డబ్బులు తిరిగి ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నాడు. అలాగే, కమిట్‌మెంట్ చిట్టీల పేర పలువురి వద్ద లక్షల రూపాయలు తీసుకొని వారికి తిరిగి చెల్లించకపోవడంతో బుధవారం బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సురేశ్‌పై రెండు చీటింగ్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

'దోపిడీదారులకు తొత్తుగా మారిన కేంద్రం'

వరంగల్ చౌరస్తా, జనవరి 10: దేశాన్ని దోచుకుంటున్న వారికి కేంద్ర ప్రభుత్వం తొత్తుగా మారిందని ఏఐసీటీయూ కేంద్ర కమిటీ కార్యదర్శి ఎన్ ప్రతాప్ విమర్శించారు. ఓంకార్ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు తుడుం అనిల్‌కుమార్ అధ్య క్షతన బుధవారం అఖిల భారత కార్మిక సంఘాల కేంద్ర, రాష్ట్రస్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సుంచు జగదీ శ్వర్, పెద్దారపు రమేశ్, జబ్బార్ నాయక్, దానయ్య, శివాని, భద్రయ్య, ఉపేందర్, నర్సయ్య, మల్లికార్జున్, ఆశీర్వాదం, మోహన్‌నాయక్, మహిపాల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

డైమండ్ పబ్లిక్ స్కూల్‌లో వైద్య శిబిరం

హసన్‌పర్తి, జనవరి 10 : హనుమకొండలోని వాసవీ కేర్ కంటి దవాఖాన, డైమండ్ పబ్లిక్ స్కూల్ సంయుక్తంగా భీమారంలోని డైమండ్ పబ్లిక్ స్కూల్(డీఎ స్‌పీ)లో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కంటి పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం జగదీశ్వర్, డైరెక్టర్లు బీ వెంకన్న, వై మహిపాల్‌రెడ్డి, ఎం కనకరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ ఐసీ ఉద్యోగుల సమ్మె

హనుమకొండ, జనవరి 10: వేతనం సవ రించాలని ఎల్ఐసీ ఉద్యోగులు వాకౌట్ సమ్మె చేపట్టారు. తమ డిమాండ్ల సాధనకు బుధవా రం బాలసముద్రంలోని ఎల్ఐసీ డివిజన్ ఆఫీ సు వద్ద ఐసీఈయూ వరంగల్ డివిజన్ అధ్య క్షు డు శ్రీహరి అధ్యక్షతన సమ్మె చేశారు. ఈ సందర్భంగా క్లాస్ వన్ అధికారుల సంఘం అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ.. ఉద్యోగులు మెరుగైన వేతనం ఇవ్వడంపై యాజమాన్యం, కేంద్రం నిర్లక్ష్యం వహించడం దారుణమ న్నారు. సత్వరమే చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

ఐనవోలు, జనవరి 10: ఐనవోలు మల్లికా ర్జునస్వామి జాతర ఏర్పాట్లను మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, హనుమకొండ అదనపు కలెక్టర్ రాధికా గుప్తా బుధవారం ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావుతో కలిసి పరిశీలించారు. క్యూలైన్లు, టిక్కెట్ కౌం టర్లు, తాగునీరు, టాయిలెట్లు, వాహనాల పార్కింగ్, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్, చెరు వు, కుంటల వద్ద ఏర్పాట్లు, పోలీసు బందోబ స్తు, వైద్య సదుపాయాలు, మీడియా సెంటర్, సీసీ కెమెరాల ఏర్పాటు, సులభ్ కాంప్లెక్స్, కంట్రో ల్ రూమ్ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. వారి వెంట కాజీపేట మున్సి పల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ ఉన్నారు.

నేరాలను నియంత్రించాలి : సీపీ

సుబేదారి, జనవరి 10 : స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు సమన్వయంతో పనిచేసి నేరాలను నియంత్రించాలని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా సూచించారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో గంజాయి రవాణా, విక్రయాలను నియంత్రించ డంలో కమిషనరేట్ పోలీసులు రైల్వే పోలీసులకు పూర్తి సహ కారం అందిస్తారని అన్నారు. కాజీపేట, వరంగల్ రైల్వే ప్రొటె క్షన్ ఫోర్స్ సీఐలు సంజీవరావు, కృష్ణకు సీపీ బుధవారం ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఆడిట్ ఆఫీసర్ బాధ్యతల స్వీకరణ

హనుమకొండ చౌరస్తా, జనవరి 10: కేయూ నూతన ఆడిట్ ఆఫీసర్‌గా సహాయ రిజిస్ట్రార్ లింగంపల్లి రాము బాధ్యతలు స్వీకరించారు. 1992వ సంవత్సరంలో విశ్వవిద్యాలయంలో ప్రవేశించిన లింగంపల్లి పరీక్షల విభాగంలో, ఇంజినీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్)లో, న్యాయకళాశాలలో, రిజిస్ట్రార్, వైస్ చాన్స్‌లర్ పేషీలో పనిచేశారు.

పుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

వరంగల్, జనవరి 10 : పుట్‌పాత్‌లను ఆక్రమించుకుని ఏర్పాటు చేసిన డబ్బాలను తొలగించారు. మంగళవారం నగ రంలోని కాళోజీ జంక్షన్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు పుట్ పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన డబ్బాలను బల్దియా అధి కారులు తొలగించారు. దీంతో చిరు వ్యాపారులు మున్సిపల్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాలతో రోడ్డు పక్కన పుట్‌పాత్ ఆక్రమణ లను తొలగిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు.

డ్రగ్స్‌ను నియంత్రించాలి

హనుమకొండ, జనవరి 10 : జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలె క్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో డ్రగ్స్ నియంత్ర ణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మత్తు పదార్థాల నియంత్రణకు అధికా రులు సమన్వయంతో పని చేయాల న్నారు. డీసీపీ ఎంఏ బారి, డీఈవో అబ్దుల్ హై, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

పరకాల, జనవరి 10 : పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు నేడు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ జగన్నా థరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరిధిలో ఉదయం 11గంటలకు డీపీ ఈవో ఆధ్వర్యంలో నిర్వహించడం జరు గుతుందని, బజాజ్ ఆటోతో పాటు పలు ద్విచక్ర వాహనాలకు వేలం నిర్వ హించబడుతుందన్నారు. ఆసక్తి గల వారు పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో హాజరు కావా లని పేర్కొన్నారు.

మత్తు పదార్థాల నివారణకు చర్యలు తీసుకోండి

- కాలనీల్లో ఫిర్యాదులకు డ్రాప్ బాక్స్‌లు
- వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

ఖిలా వరంగల్, జనవరి 10: మత్తు పదార్థాల నివారణకు చర్యలు తీసుకో వాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వీడియో కాన్ఫ రెన్స్ హాలులో బుధవారం ఆమె జిల్లాలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా, డ్రగ్స్ ముప్పును రూపుమాపడానికి యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్(ఏఎన్‌టీఎఫ్) అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించ